

కడప అదనపు కమిషనర్‌గా వై.ఓబులేసు నందన్



కడప ప్రతినిధి : కడప కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా కుడా వైస్ చైర్మన్ ఓబులేసు నందన్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కుడా వైస్ చైర్మన్ పోస్టుకు అదనంగా కార్పొరేషన్ అదనపు కమిషనర్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్టంలోని మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేసింది. ఇందులో భాగంగానే కడప కార్పొరేషన్ అర్బన్ అథారిటీ వైస్ చైర్మన్‌కు అదనపు బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. ఆయన కూడా బాధ్యతలను చేపట్టిన ఆనతి కాలంలోనే అభివృద్ధి పనుల్ని పరుగులు పెట్టించిన సంగతి తెలిసిందే. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కడప కార్పొరేషన్‌లో రహదారులు, కూడళ్ళ పనులు మరింత వేగవంతమయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చునడంలో సందేహం లేదు.



సందేశం ఇస్తున్న కలెక్టర్ విజయరామరాజు

అందరి సహకారంతో జిల్లా సమగ్రాభివృద్ధి

దేశానికే ఆదర్శం సచివాలయ వ్యవస్థ - కలెక్టర్ విజయరామరాజు



జెండా వందనం చేస్తున్న కలెక్టర్





ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన, శునకాల విన్యాసాలు



బైక్‌పై విన్యాసాలు

ప్రజాశక్తి - కడప అర్బన్

వైఎస్ఆర్ జిల్లా అందరి సహకారంతో సమాగ్రాభివృద్ధిలో పయనిస్తుందని కలెక్టర్ విజయరామరాజు అన్నారు. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం సందేశాన్ని వినిపించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వం తీసుకువెళుతుందని చెప్పారు. రైతు సంక్షేమానికి రైతు భరోసా, ఉచిత పంటల బీమా, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర, పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఉద్యానశాఖ ద్వారా జిల్లాలో 25 రకాల పంటలు పండిస్తూ 14.89 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించామన్నారు. జీవక్రాంతి పథకం ద్వారా 4,493 గొర్రెలు, మేకల యూనిట్లు కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఇచ్చామని పేర్కొన్నారు. పశు ఆరోగ్యసేవా పథకం కింద 13 సంచార అంబులెన్సుల ద్వారా ఇప్పటి వరకు 16,909 పశు వులకు వైద్య సేవలను అందించారని చెప్పారు. పాల వెల్లువ కింద జిల్లాలో అముల్ సంస్థ ద్వారా 4,308 మంది పాడి రైతుల నుంచి 9లక్షల లీటర్ల పాలను సేకరించి రూ.4.55 కోట్లను రైతులకు చెల్లించామని తెలిపారు. మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని చెప్పారు. అందులో భాగంగా ఆసరాతో ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నామన్నారు. సున్నా వడ్డీ పథకం ద్వారా ఇప్పటి వకు 4 విడతల్లో 27,010 మహిళా సంఘాలకు రూ.187.52 కోట్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. మహిళా మార్ట్ మొట్ట మొదటిసారిగా పులివెందులలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని చెప్పారు. మార్ట్‌లోఒ 7,303 మంది స్వయం సహాయ సంఘాల సభ్యులు రూ.10.95 లక్షల పెట్టుబడి పెట్టి రూ.3.90 కోట్లు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు ద్వారా అర్హులైన పేదలంరికీ 436 జగనన్న లే అవుట్ లో రూ.129.95 కోట్ల వ్యయంతో అన్ని రకాల మౌళిక వసతులు కల్పించి లక్ష 168 గృహ నిర్మాణాలు చేపట్టగా ఇప్పటి వరకు 39,042 గృహాలు పుర్తి కాగా మిగతా 61,026 గృహ నిర్మాణాలు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా 2,389 అంగవాడీ కేంద్రాల్లో 79,585 మంది గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పోషక విలువలతో కూడి పౌష్టికాహార కిట్లును ప్రతినెలా మొదటి వారంలో పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

రూ.30.04 కోట్ల ఆస్తుల పంపిణీ

పోలీస్ గ్రౌండ్ లో 2087 యూనిట్లకు సంబంధించి 9039 మంది లబ్ధిదారులకు రూ.4304.82 కోట్ల ఆస్తులను కలెక్టరు, జెసి సంబంధిత అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఇందులోడిఆర్‌డిఎ ద్వారా స్త్రీ నిధిక్రింద 6438 మంది లబ్దిదారులకు రూ. 4.69 లక్షలు. డ్వామా ద్వారా జలకళ పథకం కింద ముగ్గురు లబ్దిదారులకు రూ. 4166 కోట్లు. పశు సంవర్ధక ద్వారా 2520 మంది లబ్దిదారులకు రూ.103.50 లక్షల ఖరీదైన జీవాలు. డిసజబుల్ శాఖ ద్వారా 78 మంది లబ్దిదారులకు రూ.26.89 లక్షల ఖరీదైన ఉపకరణాలు. మెప్మా ద్వారా వివిధ పథకాల కింద 26,371 స్వయం సహాయక సంఘాలకు రూ.79.14 లక్షలు. మత్స్య శాఖ ద్వారా ఐదుగురు లబ్దిదారులకు రూ.3.74 లక్షల ఖరీదైన టివిఎస్ మోపెడ్స్ అందజేశారు.

స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం

స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబ సభ్యులను కలెక్టర్ ఘనంగా సత్కరించారు. చెన్నూరు మండలం నాగలకట్ట వీధికి చెందిన కీ.శే. పెడబల్లే బాల ఎల్లారెడ్డి కోడలు అరుణా దేవి, చెన్నూరు మండలం కె. ఒ.అర్. కాలనీ కి చెందిన శేసన్న కోడలు రమాదేవి, సి.కె.దిన్నే మండలం ఊటుకురు గ్రామానికి చెందిన సుబ్బయ్య భార్య వి. నారాయణమ్మ, సింహాద్రిపురం మండలానికి చెందిన వెంకటరెడ్డి కోడలు కమలమ్మ, కడప మండలానికి చెందిన రఘురాం మూర్తి, వెంకటరెడ్డి కుమార్తె పద్మావతి, యర్రగుంట్ల మండలం చిలమకూరు కు చెందిన శ్రీ శరత్ బాబు, పెద్ద పిచ్చయ్య కుమారుడు రత్నయ్య నాయక్‌ను ఘనంగా సత్కరించారు.



రైతులే దేశానికి పట్టుగొమ్మలని చాటుతున్న ప్రదర్శన

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న కుడా వైస్ చైర్మన్ వై.ఓబులేసు నందన్



ప్రశంసా పత్రం అందుకుంటున్న టిజిపి ఎస్ఇ వెంకట్రామయ్య



ప్రశంసా పత్రం అందుకుంటున్న డిపిఒ ప్రభాకర్‌రెడ్డి



ప్రశంసా పత్రం అందుకుంటున్న డిఎఫ్ఒ నాగార్జునరెడ్డి



ప్రశంసా పత్రం అందుకుంటున్న జిఎన్ఎస్ఎస్ ఎస్ఇ మల్లికార్జునరెడ్డి



ప్రశంసా పత్రం అందుకుంటున్న హార్టికల్చర్ డిడి మైఖేల్ రాజీవ్



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఎస్ఎ పిఒ ప్రభాకర్‌రెడ్డి



ప్రశంసా పత్రం అందుకుంటున్న జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి

జగన్ ప్రతిపక్షంలో కూర్చునేందుకు సిద్ధం : టిడిపి

కడప అర్బన్ : ప్రజా వ్యతిరేక పాలన కొనసాగించిన జగన్ రానున్న ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపు తారని తెలుసుకునే ప్రతిపక్షంలో కూర్చు నేందుకు సిద్ధమయ్యారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. హరిటవర్స్‌లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ '2021లో వెంట్రుక కూడా పీకలేరు అన్న జగన్ నేడు హ్యాపీగా దిగిపోతాను' అని అంటు న్నారని చెప్పారు. పరిపాలన అవగాహన రాహి త్యంతో రాష్ట్రాన్ని రూ.12 లక్షల కోట్ల అప్పులో ముంచి, ప్రజలపై మోయలేని భారాన్ని మోపారని విమర్శించారు. పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలను ఎల్లలు దాటించిన ఘనత జగన్‌దే అన్నారు. నాణ్యమైన విద్యలో 2018లో ఎపి రెండవ స్థానంలో నిలువగా జగన్ పాలనలో 19వ స్థానానికి పడిపోయిందని చెప్పారు. ఏపీలో 8వ తరగతి పిల్లలు కనీసం రెండవ తరగతి లెక్కలు కూడా చేయలేకపోతున్నారని ఆరోపించారు. విద్య వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన జగన్ దాని గురించి మాట్లాడడం హాస్యాస్పందమన్నారు.



సంబరాలు చేసుకుంటున్న అంగన్వాడీలు

అంగన్వాడీలు పోరాడి సాధించారు

ప్రజాశక్తి - బద్వేలు

అంగన్వాడీలు మొక్కవోనిదీక్షగా తమ హక్కులను ప్రభుత్వంపై పోరాడి సాధించుకున్నారని పలువురు పేర్కొన్నారు. స్థానిక పోరుమామిళ్లలోని శ్రీనివాస కల్యాణం మండపంలో శుక్రవారం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోరాడి సాధించిన మున్సిపల్, అంగన్వాడీ ఉద్యమకారులకు అభినందన సభ సిఐటియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదనవిజయకుమార్ మాట్లాడుతూ అతి తక్కువ వేతనం పొందుతున్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్ జీతాలు జూన్ నుంచి పెంచుతామని లిఖితపూర్వక హామీతో 42 రోజుల సుదీర్ఘ పోరాటం ద్వారా , అంగన్వాడిల ఐక్యత ద్వారా సమ్మె విజయవంతమైందని చెప్పారు. 16రోజుల మున్సిపల్ కార్మికులుసమ్మె చేయడం ద్వారా కొన్ని హక్కులు సాధించుకున్నారని, కామ్రేడ్ లెనిన్ చెప్పిన విధంగా సమ్మె, పోరాటాలు పాఠాలుగా నేర్చుకొని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికవర్గానికి ఇలాంటి సమ్మెలు దిక్సూచిగా ఉండాలని, పోరాటం ద్వారా రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని వారు కోరారు. సమ్మె కు ప్రత్యక్ష, పరోక్ష మద్దతు తెలిపిన ప్రజాసంఘాలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రతి ఒక్కరికీ సిఐటియు తరుపున అబివందనలు తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు కార్యదర్శి షరీఫ్, నాగార్జున, మహిళా సంఘం నాయకురాలు గౌతమి, మొక్షమ్మ, వ్యవసాయ కార్మికసంఘం గోపవరం మండల కార్యదర్శి ఖదిరయ్య, విద్యుత్ సంగం నాయకులు పిసి కొండయ్య, వృత్తిదారుల నాయకులు సుబ్బారాయుడు, జి సుబ్బరాయుడు, ఆవాజ్ నాయకులు అన్వర్ బాషా, మున్సిపల్ నాయకులు శ్యామ్, హరి సత్యరాజ్ అంగన్వాడీలు సుభాషిణి జయప్రద, ,సత్యవతి సుభద్ర , విజయమ్మ, ఉమాదేవి, మహాలక్ష్మి, తులసమ్మ ,కృష్ణవేణి , లక్ష్మీ నరసమ్మ ప్రవీణ అరుణ, సిఐటియు నాయకులు అదిల్, గురయ్యా ఒబులరెడ్డి పొట్టిబాష పాల్గొన్నారు.

సిఐ హేమకుమార్‌కు సన్మానం

చెన్నూరు : ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ సిఐగా ఉద్యోగోన్నతి పొందని హేమ కుమార్‌ను యాదవ సంఘం నాయకులు సన్మానించారు. కడపలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్దనున్న ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఐగా పని చేస్తున్న వారికి సిఐ ప్రమోషన్ కల్పించింది. అందులో భాగంగా హేమకుమార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని యాదవ నాయకులు ఆయనను పూలమాలతో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యాదవ నాయకులు గంగాదేవి గంగయ్య యాదవ్, కావేటి ప్రతాప్ యాదవ్, త్రివిక్రమ్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, చీర్ల, చెన్నయ్య యాదవ్, ఓబులేష్ యాదవ్, ప్రతాప్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు యాదవ్, రవితేజ యాదవ్, చెన్నారెడ్డి యాదవ్, రెడ్డయ్య యాదవ్, వెంకటేష్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్ యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

పక్షపాత ప్రశంసాపత్రాలు!

జాబితాలో తూర్పుగోదావరి డిఎఫ్ఒ
నెల కింద ప్రమోషన్‌పై వచ్చిన వారికి చోటు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

గణతంత్ర్య దినోత్సవ వేడుక ప్రశంసాపత్రాల ఎంపిక ఇష్టారాజ్యంగా నడిచింది. జిల్లాలోని సుమారు 76 డిపార్టుమెంట్లలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రశంసాపత్రాలను అందజేయడం ఆనవాయితీగా వస్తున్న సంగతి తెలిసిందే. తాజా గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లాలోని 76 డిపార్టుమెంట్ విభాగాలకు చెందిన ఉత్తమ పనితీరు కనబరిచిన 485 అధికారుల పేర్లను కలెక్టర్ పరిశీలనకు ఆయా విభాగాల ఉన్నతా ధికారులు పంపుతున్న సంగతి తెలిసిందే. కలెక్టర్ పరిశీలన అనంతరం జాబితాను తయారు చేయడం ఆనవాయితీ. జిల్లా అటవీశాఖ చేసిన ఎంపికలో కడప డిఎఫ్ఒతోపాటు, ఏడాది కిందట తూర్పుగోదావరి జిల్లాకు బదిలీపై వెళ్లిన డిఎఫ్ఒ పేరు ప్రశంసాపత్రం జాబితాలో చోటుచేసుకోవడం గమనార్హం. నీటి పారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న ఓ ఉన్నతాధికారికి కడప, అన్నమయ్య జిల్లాల జాబితాల్లో పేరు చోటుచేసుకుంది. లోపభూయిష్ట ఎంపికైన నేపథ్యంలో ప్రశంసా పత్రాలకు ఎంపికైన ఉన్నతాధికారుల పనితీరును పరిశీలించకుండానే ప్రశంసా పత్రాలకు ఎంపిక చేయడమేమిటనే వాదన వినిపిస్తోంది. జిజివాచ్‌లో ఉత్సవ విగ్రహం మారినట్లు విమర్శలు ఎదుర్కొంటున్న ఓ ఉన్నతాధికారి, ప్రతి జిల్లా పరిషత్ సమావేశంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయనే ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న మరో ఉన్నతాధికారికి, ఇటీవలే ఇండస్ట్రియల్ డిపార్టుమెంట్‌కు ప్రమోషన్‌పై వచ్చిన ఉన్నతాధికారులను ప్రశంసాపత్రాలకు ఎంపిక చేయడమేమిటనే వాదన వినిపిస్తోంది. ప్రశంసా పత్రాలకు ఎంపికైన పేర్లను పనితీరును పరిశీలిస్తే మరికొందరి పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందనే విమర్శ వినిపిస్తోంది. ఏదేమైనా గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రాలకు ఎంపిక కావడానికి పనితీరు ప్రామాణికం గాకుండా ఉన్నతాధికారుల ప్రాపకాల్ని సంపాదిస్తే సరిపోతుందనే భావన ఉద్యోగుల్లో వ్యక్తమవుతుండడం విస్మయాన్ని కలిగిస్తోంది.

'స్టేట్ సోషలిజం' సాధనే తక్షణ కర్తవ్యం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

అంబేద్కర్ ఆశించిన 'స్టేట్ సోషలిజం' సాధించడమే తక్షణ కర్తవ్యం, హిట్లర్ లాగా మోడీ రాజ్యాంగాన్ని తొక్కి పట్టి నియంతృత్వాన్ని ప్రవేశపెడుతున్నారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఐటిఐ సర్కిల్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ముందు కార్మిక, కర్షక ఐక్య వేదిక ఆధ్వర్యంలో బిజెపి మోడీ ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ ప్రజా సంఘాల కేంద్ర కమిటీల పిలుపు మేరకు 'నిరసన ఆందోళన' నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ భారత 'రాజ్యాంగ ముసాయిదా కమిటీ' చైర్మన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లిఖితపూర్వక రాజ్యాంగంలోని ఆర్టికల్స్14 నుంచి 18 వరకు సమానత్వ హక్కు ప్రాథమిక హక్కుగానూ, స్వేచ్ఛ హక్కును19 నుంచి 22 వరకు, 29,30 సాంస్కృతిక విద్యా హక్కులు కల్పించారన్నారు, ఆర్టికల్ 226, 227లో, 'రాజ్యాంగ పీఠిక'కు భిన్నంగా పార్లమెంటు, అసెంబ్లీలో, ఏ పార్టీ పాలక ప్రభుత్వాలైన చట్టాలు, రాజ్యాంగ సవరణలు చేస్తే చల్లవని సుప్రీంకోర్టు తీర్పులు ఇవ్వాలని రాజ్యాంగం అవకాశం కల్పించిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసులు రెడ్డి, బి.మనోహర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, నాగ సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక ఉభయ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శివకుమార్, వి.అన్వేష్, సుబ్రహ్మణ్యం, రైతు ఉభయ సంఘాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోపాలకృష్ణయ్య, బి.దస్తగిరి రెడ్డి, ఎం.వి.సుబ్బారెడ్డి, భాస్కర్లు, సిఐటియు, ఎఐటియుసి, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఎ.రామ్మోహన్, చంద్రారెడ్డి, బాదుల్లా, మనోహర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ఆర్.బాబు, లోక్ సత్తా నాయకులు దేవర కృష్ణ, రైతు స్వరాజ్య వేదిక అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడారు. కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న వామపక్ష ప్రజాసంఘాల నాయకులు



ర్యాలీలో మాట్లాడుతున్న నాయకులు

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- జాతి సమైక్యత ర్యాలీలో వక్తలు

ప్రజాశక్తి - కడప అర్బన్

రిపబ్లిక్ డే సందర్భంగా నగరంలో జాతి సమైక్యత కోసం ర్యాలీ(ప్రదర్శన) నిర్వహించారు. కోటిరెడ్డి సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఓబుల్ రెడ్డి, లక్ష్మి రాజా మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొని ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో అన్ని మతాలు, కులాల మధ్య సామరస్యం ఆవస్యకథను ఈ ప్రదర్శన గుర్తుచేసిందని తెలిపారు. దేశ ప్రజలు అందరూ కలిసి ఉన్నప్పుడే దేశం బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ద్వేషాలు పెరిగితే దేశం అంతర్గతంగా బలహీనమవుతుందని తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే సైన్సు రంగం అభివృద్ధి చెందాలన్నారు. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడే ప్రజలకు ఉపాధి లభిస్తుందన్నారు. ప్రజలు వందల సంవత్సరాలుగా కలిసి, మెలిసి శాంతియుతంగా, సంతోషంగా జీవిస్తున్నారని చెప్పారు. దీన్ని కొనసాగించు కోలేకపోతే అందరం నష్టపోతామని హెచ్చరించారు. మన భవిష్యత్ తరాలకు శాంతియుతమైన వాతావరణాన్ని దేశంలో, రాష్ట్రంలో, కడపలో నెలకొల్పాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ప్రజలందరూ స్వార్ధ ప్రయోజనాల కోసం మనల్ని పావులుగా వాడుకోవాలని చూసే వారిని దూరంగా పెట్టాలన్నారు. కార్యక్ర మంలో జి. చంద్రశేఖర్ శివరాం, డాక్టర్ మల్లెలభాస్కర్,రవి,డాక్టర్ ఫరూక్, సత్తార్ ఫైజీ, డాక్టర్ మహేశ్వర్ రెడ్డి,డాక్టర్ రాజవంగల్ రెడ్డి, డాక్టర్ చంద్రమోహన్ రెడ్డి, బాబు బాయ్, ఇలియాస్, జయప్ప, సునీల్, చంద్ర, వెంకట శివ, సిఆర్వి ప్రసాద్, శంకర్, శ్రీనివాసులు, ఓబులేసు, నాగార్జున, సంజయ్, కలీం, రాఘవరెడ్డి, రఘునాథరెడ్డి, మహమూద్, సునీత, సనావుల్లా, తస్లీమ్, నరసింహారెడ్డి, ఓబులేసు, మద్దిలేటి, నాగ సుబ్బారెడ్డి, ఓబయ్య, మక్బుల్ బాషా, సాదిక్, వాజిద్, తాజుద్దీన్, బండి రాజన్న, జసింత ,సావంత్ సుధాకర్, రాజేంద్ర, శ్రీనివాసులు రెడ్డి, మనోహర్, రామ్మోహన్,పాపిరెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కడప అర్బన్ : సిఐటియు జిల్లా కార్యాలయంలో శుక్రవారం మెడికల్ రిప్రజెంటేటివ్స్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. కార్యదర్శి జింక శంకర్ నారాయణ నివేదికను ప్రవేశపెట్టారు. వచ్చిన సభ్యులందరూ ఆమోదించారు. ప్రెసిడెంట్ రాంభూపాల్ రెడ్డి అధ్యక్షత వహించి సమావేశాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ తన సందేశాన్ని వినిపించారు. రాష్ట్ర కమిటీ సభ్యులు వి.రామాంజుల రెడ్డి మాట్లాడుతూ మెడికల్ రెప్రజెంటేటివ్స్ కు కార్మిక చట్టాలు అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రాష్ట్ర జాయింట్ జనరల్ సెక్రటరీ మనోహర్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో శ్రమ దోపిడీని కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ రెప్రజెంటేటివ్స్ అందరూ సంఘటితంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సేల్స్ ప్రమోషనల్ ఎంప్లాయిస్ యాక్టును ప్రతి మెడికల్ రిప్రజెంటేటివ్స్ కు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి విచ్చేసిన సభ్యులు కొత్త కార్యవర్గాన్ని 2024 ఏడాదికి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాంభూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కిరణ్, అమర్నాథ్, కార్యదర్శిగా శంకర్ నారాయణ, సంయుక్త కార్యదర్శులుగా మహేష్, రాం పుల్లయ్య, కోశాధికారి వలి, వర్కింగ్ కమిటీ మెంబర్లుగా బాల గురవయ్య, సిద్ధారెడ్డి, శివశంకర్ రెడ్డి, హరి నాగిరెడ్డి, శివప్రసాద్, సాయి కళ్యాణ్, రాధాకృష్ణ, బాలగంగాధర్, నరసింహ, దుర్గా, సురేష్ ఎన్నికయ్యారు.

28న పెన్షనర్ల సమావేశం

ప్రజాశక్తి - కడప సిటీ

ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.శ్రీనివాసులు, బి.సుభాన్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28న ఐఎంఎ హాలులో రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పెన్షనర్స్ సమస్యలే ఎజెండా ఉంటాయని చెప్పారు. ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్ మంజూరు మొదలుకుని ఆరు రకాల డిమాండ్లపై సమగ్రంగా చర్చిస్తామని తెలిపారు. పార్టీ ఉపాధ్యక్షులు మునెయ్య పెన్షనర్స్ సమస్యలపై వివరిస్తారన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

కలసపాడు : యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని వివేకానంద ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో 'యువత – సామాజిక బాధ్యత' అనే అంశంపై శుక్రవారం స్థానిక షిరిడీ సాయిబాబా ఐటిఐ కళాశాలలో చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. పేదలు, వ్యాధిపీడితులకు నిస్వార్థంగా సేవలందించినప్పుడే జీవితానికి సార్థకత చేకూరుతుందని పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు రామకృష్ణారెడ్డి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సత్కరించారు. యువకులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పీరయ్య , రంగయ్య పాల్గొన్నారు.

27 నుంచి 36 గంటల దీక్షలు : డివైఎఫ్ఐ

కడప అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా డిఎస్‌సి ప్రకటనపై అదిగో.. ఇదిగో అంటూ.. నిరుద్యోగులను నయవంచన చేసిందని, తక్షణమే మెగా డిఎస్‌పి పై ప్రకటన చేయాలని, లేని పక్షంలో ఈనెల 27 నుంచి విజయవాడ ధర్నా చౌక్ వద్ద 36 గంటల నిరసన దీక్షలు చేపడతామని డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి. ఎం. ఓబులేసు తెలిపారు. శుక్రవారం డివైఎఫ్ఐ కార్యాలయంలో నగర ఉపాధ్యక్షులు విజయ్, నాయకులు ఉదయ్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎం ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్రంలో 1.88లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట కేవలం 1. 69లక్షలు మాత్రమే ఉన్నారని దాదాపు 18,520 ఖాళీగా ఉన్నాయని ఇవే కాక ఈనెల చివరి నాటికి మరో 5వేలమంది ఉపాధ్యాయులు విరమణ పొందుతున్నారని చెప్పారు. కేంద్రం చెబుతున్న లెక్కల ప్రకారం 40వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 117జీవో పేరుతో మరో 10వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని గుర్తు చేశారు. తెలుగు మీడియం తీసివేసి 15వేల ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిన ఘనత జగన్మోహనరెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించాలని దీక్షలు అనంతరం ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ట్రాఫిక్ రూల్స్ కరపత్రాలు పంపిణీ

కడప : ప్రతి ఒక్కరికీ ద్విచక్ర వాహనం ఎంతో అవసరం అని వాటిని అతివేగంతో నడిపి ప్రమాదాలకు గురికా వద్దని. ట్రాఫిక్ ఎఎస్ఐ ఎస్. శివాజీ అన్నారు. 35 జాతీయ రహదారి భద్రత మాసో ఉత్సవాల సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ ముద్రించిన ట్రాఫిక్ నిబంధన కరపత్రాలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో. ఆర్ఆర్ సంస్థ అధ్యక్షులు. షేక్ రాయల్ కరిముల్లా ట్రాఫిక్ పోలీస్ అధికారు. వెంకటసుబ్బయ్య చెన్నయ్య. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

సంఘ సేవకులకు సన్మానం

ప్రజాశక్తి- కడప అర్బన్

పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ పాఠశాలలో సంఘ సేవకులను శుక్రవారం డైరెక్టర్ సయ్యద్ గౌస్ పీర్ సన్మానించారు. 50 సార్లు రక్తదానం చేసిన డాక్టర్ సయ్యద్ అహ్మద్, ఎన్నో రక్తదాన శిబిరాలు నిర్వహించిన ఖూన్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ తారిక్ అలీ, ఎన్నో సామజిక సేవలు నిర్వహించిన సయ్యద్ మౌలలీని శాలువా కప్పి, మెమోంటోతో సన్మానించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా


చక్రాయపేట : గండిలో పతాకావిష్కరణ చేస్తున్న చైర్మన్ కృష్ణతేజ, అధికారులు

ప్రజాశక్తి - వేంపల్లె

గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేంపల్లెలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలపై శుక్రవారం మువ్వన్నెల జెండా రెపరెప లాడింది. పోలీసుస్టేషన్‌లో సిఐ చాంద్‌బాషా, ఎంపిడిఒ కార్యాలయం వద్ద జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉషాకిరణ్ పాఠశాలలో కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, శ్రీచైతన్య పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, స్వామి వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, శ్రీనివాస పాఠశాలలో కరస్పాండెంట్ కేశవులు, నారాయణ పాఠశాలలో కరస్పాండెంట్ నారాయణరెడ్డి, వికాష్ పాఠశాలలో కరస్పాండెంట్ నజీర్, లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఎంపిపి భారతి పాఠశాలలో హెచ్ఎం ఆంజనేయులు, ఎంఆర్‌సి సెంటర్ వద్ద ఎంఇఓ స్టాలిన్ ఐజాక్, టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ రామమునిరెడ్డి, తేజా పాఠశాలలో కరస్పాండెంట్ మహదేవరెడ్డి, ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటిలో డైరెక్టర్ కుమార స్వామి గుప్తా జాతీయ జెండాను ఎగుర వేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విధుల్లో ప్రతిభ చూపిన వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రతిభ అవార్డులను ఎంపిడిఒ సంపతి దివిజ ప్రదానం చేశారు. 'వేంపల్లె గురించి నా మాటల్లో' అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చూపిన 17 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. **చాపాడు :** మండల పరిధిలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, ఎంపిపి టి.లక్ష్మమయ్య జెండా ఎగురవేసి వందనం చేశారు. తహశీల్దార్ యామిని, ఎస్ఐ కొండారెడ్డి, మండల అధికారులు తమ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. హైస్కూల్‌లో జెండా వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఇఒ రవిశంకర్, ఉపాధి ఎపిఒ జగదీశ్వర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, సచివాలయాలు, పాఠశాలల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ సర్పంచులు, అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. **ఖాజీపేట :** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం కార్యాలయాలు, ప్రయివేట్ సంస్థల యజమానులు జాతీయ జెండాను ఎగురవేసి, దేశభక్తి గీతాలు ఆలపించారు. మండలం పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కరెస్పాండంట్ బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతి, గ్రూప్-1 అధికారి బీరం శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ జెండా వందనం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఉదయ భారతి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి, సిబ్బంది జెండా వందనం చేశారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** భారతదేశ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక గురవయ్య తోట వీధిలోని శ్రీ రాజీవ్ స్కూల్‌లో కరస్పాండెంట్ సుధాకర్, చైర్మన్ రాజేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీజీ, చాచా నెహ్రూ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టెస్సి, రమాదేవి, లక్ష్మీదేవి, సుధా, ప్రియాంక, విజయలక్ష్మి, రేణుక, మస్తాన్ బి, డయానా, ప్రసన్న, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** జమ్మలమడుగులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి కోర్టులో, ఆర్డిఓ, తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలలో సంబంధిత అధికారులు, టిడిపి కార్యాలయంలో చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎస్సి సెల్, మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు నెల్సన్, జయచంద్ర, ఫిలిప్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అల్లం సూర్యనారాయణ, కార్యదర్శి నల్లంసెట్టి నాగార్జున, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ బోయిన గురుమూర్తి యాదవ్, న్యాయవాది రామ్మోహన్, బాలాజీ హైస్కూల్‌లో డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి, పద్మావతి, జాన్స్, టి.కె.ఆర్ జీవన జ్యోతి, పూజిత, గౌతమ్ మోడల్ స్కూల్‌లో వరుసగా చంద్రఓబులరెడ్డి, రవిశేఖర్, మోహన్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మునిస్వామి జెండా ఆవిష్కరించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. **సింహాద్రిపురం :** మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్ బాషా, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ రోషన్, వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ ఖాదర్‌వలి జాతీయ జెండాను ఎగుర వేశారు. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పంచాయతీ ఇఒ హరికిషోర్, ఎంపీటీసీ జాఫర్, మార్కెట్ యార్డ్ సెక్రటరీ శంకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **పులివెందుల రూరల్ :** పట్టణంలోని కదిరి రోడ్డు సమీపంలోని వికాస్ విద్యాసంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కరస్పాండెంట్ రవికుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ సురేష్ బాబు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు **వైవీయూలో.. కడప / కడప అర్బన్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం పెరేడ్ లో 74వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. విసి చింతా సుధాకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెల్యూట్ చశారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ వై.పి.వెంకట సుబ్బయ్య, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ శాఖ సంచాలకులు డాక్టర్ కె.రామసుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, అధ్యాపకులు, సహాయక సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. **కడప కోర్టు ప్రాంగణంలో...** 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం కడప జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జి. శ్రీదేవి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయమూర్తులకు, న్యాయశాఖ ఉద్యోగులకు, న్యాయవాదులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. **జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..** 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను పార్టీ నగర అధ్యక్షులు వై విష్ణు ప్రీతం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి జకరయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు వెంకటరమణారెడ్డి, మధు రెడ్డి, కోపూరి శ్రీనివాసులు ఒబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కుళ్లాయప్ప ఒబిసి రాష్ట్ర అధ్యక్షులు, మల్లెం విజయభాస్కర్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, కదిరి ప్రసాద్ గౌడ్, మామిళ్ల నరసింహులు, నాసిర్ అలీ ఖాన్, లావణ్య, సంతోషమ్మ, మహమ్మద్ వలీ ఖాన్, మల్లికా బేగం, సాతర్ల వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు. **వైసిపి జిల్లా కార్యాలయంలో..** శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, వైసిపి జిల్లా, నగర అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ఎల్ఐసి కార్యాలయంలో..** 75 వ రిపబ్లిక్ డే సందర్భంగా ఎల్ఐసి కార్యాలయంలో ఎల్ఐసి ఎస్‌డిఎం కె.గిరిధర్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. సంస్థ తరపున ఆయన ప్రఖ్యాత చిత్రకారుడు ఆనంద్ రాజుకు, 20 మంది 108 సిబ్బందికి, సంస్థలోని కిందిస్థాయి వర్కర్లకు, వ్యాఖ్యాత ముడియం కిషోర్ కుమార్ కు, రచయిత రామచంద్రరావుకు, గాయకుడు కస్తూరి రంగాచార్యులకు సన్మానం చేశారు. కార్యక్రమాల్లో అధికారులు శ్యాంసుందర్రావు, ఆనందరావు, సత్య శ్రీనివాస్, సత్య ప్రసాద్, రమణ, రఘునాథ రెడ్డి, సుధీకర్ పాల్గొన్నారు. **తొగట సంఘం ఆధ్వర్యంలో..** తొగట వీరక్షత్రియ సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ ఎగురవేశారు. కార్యక్రమంలో నగర శాఖ అధ్యక్షులు కళ్యాసుధాకర్, కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు బాలచౌడన్న కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు ఉమ్మడిశెట్టి సుబ్రమణ్యం, కందికండి రమేష్ బాబు, దొండ్ల వెంకటరమణ ,అంబటి నాగయ్య, బొలిశెట్టి వెంకటస్వామి, బండి కృష్ణయ్య, కొరకూటి వెంకటసుబ్బన్న, బొమ్మల వెంకటయ్య, వెలిగండ్ల సుబ్బరాయుడు, గోవిందు వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు టేకూరి పుష్పాంగద,సుంకర శివశంకర్ సుంకర నారాయణస్వామి, పూజల మురళి, బొలిశెట్టి సుబ్బయ్య, స్వామి, వీరప్పనాయన పల్లె మండల అధ్యక్షులు బండారు కృష్ణయ్య రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు వేల్పుల సుబ్రమణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు నగరక శాఖ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు **బద్వేలు :** రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీ.జి కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన శాసన సభ్యులు డాక్టర్ సుధా, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి జెండా ఎగుర వేసిజెండా వందనం స్వీకరించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్ని సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.సుబ్రహ్మణ్యం, కార్పొరేషన్ చైర్మన్లు, కన్వీనర్లు, కౌన్సిలర్లు, కళాశాల అధ్యాపక బృందం, స్థానిక ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఎన్.సి.సి. కేడెట్స్, డిగ్రీ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **కలసపాడు :** మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర వేడుకలను ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చైర్మన్ బాల్‌రెడ్డి జయమ్మ, కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్స్, మాస్ డ్రిల్ , వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పిఇటి కొమల మేరి, వినీత్, స్పోకెన్ ఇంగ్లీష్ మాస్టర్ రమేష్, వసంత కుమారి, మార్తమ్మ, ప్రీతి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ రావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. **చెన్నూరు :** మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి సొసైటీ కార్యాలయంలో సొసైటీ కార్యదర్శి గంగిరెడ్డి జాతీయ ప్రధాన ఆవిష్కరించారు, మండలంలో అన్ని కార్యాలయాల వద్ద, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో జి ఎన్ భాస్కర్ రెడ్డి, చీర్ల సురేష్ యాదవ్, అల్లి శ్రీరామ్ మూర్తి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, టి ఎన్ చంద్ర రెడ్డి, ఓబుల్ రెడ్డి, సర్పంచ్ సిద్దు గారి వెంకట సుబ్బయ్య, కొండపేట సర్పంచ్ తుంగ. చంద్ర యాదవ్, ఎంపీటీసీ నాగిరెడ్డి, పంచాయతీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు **ఒంటిమిట్ట :** తహశీల్దార్, సిఐ కార్యాలయం, పోలీస్టేషన్‌లలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘంగా నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసులు, జిల్లా ఉన్నతాధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **వల్లూరు :** మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తహశీల్దార్, ఎంపిడిఒ , వ్యవసాయశాఖ, విద్యుత్, పోలీస్, ఆరోగ్య, సచివాలయం కార్యాలయాల్లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో అత్యంత వైభవంగా జెండాలు ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **బి. కోడూరు :** మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్‌లలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులు నిర్వహించారు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగవేశారు.


కడప : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


కడప అర్బన్ : పీస్ స్కూల్లో..



కడప అర్బన్ : సాయిబాబా స్కూల్లో ..



చాపాడు : ఎంపిడిఒ కార్యాలయంలో..


కడప : కోర్టు ఆవరణలో..


కడప అర్బన్ : గురుకుల్ విద్యాపీఠ్‌లో..


కలసపాడులో..


ఖాజీపేట : బీరం స్కూల్లో..


వేంపల్లె : ఉషాకిరణ్ స్కూల్లో..



కడప అర్బన్ : నాగార్జున మోడల్ స్కూల్లో..


కడప అర్బన్ : కెఎస్ఆర్ఎంలో..


కడప అర్బన్ : నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సొసైటీ కేంద్రంలో..



ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రాజీవ్ స్కూల్లో..

రెండో రోజుకు చేరిన సిపిఎం రిలే దీక్షలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

అమృత్‌నగర్‌లో కనీస వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో చేపట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి రెండోరోజుకు చేరుకున్నాయి. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అమృత్‌నగర్‌లోని స్థలాలకు కనీస వసతులు కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ లబ్ధిదారులు లక్షలు ఖర్చుపెట్టి బేస్ మట్టాలు వేసుకున్నారని, కొందరు ఇళ్లను నిర్మించుకున్నారని తెలిపారు. వీరంతా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అన్ని వార్డుల్లో నివాసం ఉన్నారన్నారు. మరికొందరు పంచాయతీలో నివాసం ఉన్నారు. వీరికి అమృత్‌నగర్‌లో స్థలాలు ఇచ్చారన్నారు. స్థానిక అధికారులు స్పందించకుంటే కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. దీక్షలో కూర్చున్నవారు రాముడు, మధుసూదన్‌రెడ్డి, అంజిబాబు, రాజు, శారద, రాములమ్మ, రఫీ, ఫాతిమా, నరసింహ, లత, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేటి నుంచి నిరాహారదీక్ష

జమ్మలమడుగు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం మెగా డిఎస్సీ విడుదలలో తీవ్ర జాప్యం చేయడాన్ని నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శని, ఆది వారాల్లో 36 గంటలపాటు నిరాహార దీక్షలు చేపడుతున్నామని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి శివకుమార్ తెలిపారు. స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో శుక్రవారం డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి తులసీశ్వర్ యాదవ్‌తో ఆయన విలేక రులతో మాట్లాడుతూ నిరాహార దీక్షను విజయ వంతం చేయాలని డిఎస్సీ అభ్యర్థులను కోరారు. నిరుద్యోగుల పట్ల సిఎం జగన్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, గడిచిన నాలుగేళ్లల్లో ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చేవారన్నారు. ఇప్పటికైనా నోటిఫికేషన్ ఇవ్వకుంటే రాబోవు రోజుల్లో ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవన్నారు.


విజేతలుగా నిలిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వేమన పద్యపోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేమన జయంతి సందర్భంగా వేమన ఫౌండేషన్ రాష్ట్రస్థాయిలో చేపట్టిన వేమన పద్య పోటీలను శుక్రవారం నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రమాదేవి, తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత తవ్వా ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన డి.మహేష్, వెంకట సుభాన్, సూర్యతేజకు పతకాలతోపాటు వేమన పద్యాల పుస్తకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. మరో 7మందికి పుస్తకాలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. పాల్గొన్న మరో 15 మందికి వేమన పద్యాల పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్. సూర్యనారాయణరెడ్డి, గోశెట్టి రామమోహన్, ఆవుల శ్రీనివాసులు, మణిప్రకాశ్, సురేంద్ర నాయక్, స్వర్ణలత, భారతి, దివ్యమణి, వనజ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు చిరుధాన్యాల మేళా

ప్రజాశక్తి- చాపాడు

మైదుకూరు మండలం వనిపెంట వద్ద ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం చిరుధాన్యాల మేళా నిర్వహిస్తున్నట్లు సీనియర్ శాస్త్రవేత్త బాలకృష్ణ తెలిపారు. ఈ మేళాలో రైతులకు, ప్రజలకు చిరుధాన్యాల వాడకం.. వాటి ఉపయోగం.. సాగు పద్ధతులు అనే అంశాలపై అవగాహన కల్పించనున్నారు. జిల్లాలోని రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిరుధాన్యాల గురించి పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని ఆయన కోరారు.

విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి

జమ్మలమడుగు రూరల్ : ఎవరి విధులు, బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తించాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి భార్గవి సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రభుత్వ బాలికల ఎస్సి హాస్టల్ విద్యార్థులకు ఆమె స్వీట్స్ పంపిణీ చేశారు. స్థానిక కోర్టులో జెండా ఆవిష్కరణ అనంతరం జడ్జి భార్గవి సబ్ జైల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆ తర్వాత బాలికల వసతిగృహం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మెనూ ప్రకారం భోజనం, సౌకర్యాలు అందుతున్నాయా అని సబ్‌జైల్, వసతి గృహంలో ఆరా తీశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మోసం

ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్) : అన్ని వర్గాల ప్రజలను నమ్మించి వైసిపి ప్రభుత్వం మోసం చేసిందని టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనిక, ఆయన అక్క హరిత పేర్కొన్నారు. స్థానిక 9వ వార్డు పరిధిలోని శ్రీనివాసనగర్‌లో శుక్రవారం బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి దస్తగిరయ్య, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, రాజుపాలెం మండలం కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, 9వవార్డు టిడిపి నాయకుడు కరీముల్లా, శ్రీను, డిపో షఫీ, ఎఫ్ఎం షరీఫ్, జాకీర్, రఫీ, మాబాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో 50 కుటుంబాలు చేరిక

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని గూడెంచెరువు పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో శుక్రవారం సాయంత్రం భూపేష్‌రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలు చేరాయి. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు షేక్ జాఫర్ హుస్సేన్, పల్లా సుబ్బయ్య, బుజ్జి యాదవ్, సాదక్, ఖాసిం, గాజులబాషా, సుబ్బు, మహబూబ్ బాషా, మాబు హుస్సేన్, మహబూబ్ షరీఫ్, ముబారక్, కొండా వెంకటేష్, శేఖర్, బాబా ఫక్రుద్దీన్ తదితరులున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ బదిలీ

ప్రొద్దుటూరు : మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి 92 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. ఇందులో భాగంగా వెంకటరమణయ్యను గుంతకల్ మున్సిపల్ కమిషనర్‌గ బదిలీ అయ్యారు. గుంతకల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్‌ను ప్రొద్దుటూరుకు బదిలీ చేశారు.